క్లుప్తంగా

తాగునీటి సమస్యలపై దృష్టి

గుర్రంకొండ: వేసవికాలంలో గ్రామాల్లో నెల కొన్న తాగునీటి సమస్యలపై దృష్టి సారించాలని ఆర్‌డబ్ల్యూఎస్ డీఈ శివమోహన్ అన్నారు. శనివారం స్థానిక మండలపరిషత్ కార్యాలయంలో పంచాయతీ కార్యదర్శులతో సమావేశం నిర్వహించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎండలకు గ్రామాల్లో తాగునీటి బోర్లలో నీటి మట్టం తగ్గిపోందన్నారు. గ్రామాల్లో తాగునీటి సమస్యల పరిష్కారానికి పంచాయతీ కార్యదర్శులు చొరవచూపాలన్నారు. చేతిపంపులు బాగుచేయించడం, బోర్లలో అదనపుపైపులు ఏర్పాటు చేసుకోవడం, అవసరమైనచోట రీ బోర్లు వేయాలన్నారు. ఈ సమావేశంలో ఎంపీడీఓ జగదీశ్వర్‌రెడ్డి, ఆర్‌డబ్ల్యూఎస్ ఏఈ లాల్ స్వామి, ఏఓ నాగశివా రెడ్డి, పంచాయతీ కార్యదర్శులు పాల్గొన్నారు.

కరపత్రాలు పంపిణీ

వాల్మీకిపురం: సంక్షేమ ఫలాలు సవ్యంగా అర్హులైన ప్రతి ఒక్కరికీ దక్కాలంటే వైఎస్సార్‌సీపీ ప్రభుత్వంతోనే సాధ్యపడుతుందని ఉప సర్పంచ్ కేశవ రెడ్డి అన్నారు. శనివారం పట్టణంలోని పునుగుపల్లిలో ఇంటింటికి వెళ్లి కరపత్రాలను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో శ్రీనివాసులు, రఘు, ఖాదరి, నాగరాజ, రవీంద్ర రెడ్డి, నరసింహులు, తదితరులు పాల్గొన్నారు.

చౌక దుకాణం తనిఖీ

కలకడ : మండలంలోని ప్రతి బియ్యం కార్డుదారునికి విధిగా రాగిపిండిని కానీ, రాగులు కానీ అందజేయాలని సివిల్‌సప్లై డిప్యూటీ తహసీల్దార్ కృపావతి ఆదేశించారు. శనివారం మండలంలోని కోన, నడిమిచెర్ల పంచాయతీలలో జరుగుతున్న ఇంటింటికీ రేషన్, ప్రభుత్వ చౌకదుకాణాలను తనిఖీ చేశారు. వేసవిని దృష్టిలో పెట్టుకుని ఉదయం, సాయంత్రం పంపిణీ చేయాలని సూచించారు.

టీకాలపై అవగాహన

కలికిరి: వ్యాధి నిరోధక టీకాల ఆవశ్యకతపై చిన్నారుల తల్లిదండ్రులకు అవగాహన కల్పించాలని డీఐఒ డాక్టర్ ఉషశ్రీ అన్నారు. మండలంలోని మేడికుర్తి పీహెచ్‌సీ పరిధిలో గల కలికిరి–2, మర్రికుంటపల్లి విలేజ్ హెల్త్ క్లినిక్ కేంద్రాలలో వ్యాధినిరోధక టీకాల కార్యక్రమాన్ని ఆమె శనివారం తనిఖీ చేశారు. అనంతరం రికార్డులను పరిశీలించారు. కార్యక్రమంలో వైద్యాధికారి చిన్నరెడ్డెప్ప, హెచ్ఈ రఫీ, ఏఎన్ఎంలు, ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

ఉచిత రక్త గ్రూపు నిర్ధారణ పరీక్షలు

మదనపల్లె సిటీ: స్థానిక ప్రభుత్వ మహిళా డిగ్రీ కాలేజీలో శనివారం హెల్పింగ్ మైండ్స్ ఆధ్వర్యంలో విద్యార్థినులకు ఉచిత రక్తవర్గీకరణ చేశారు. విద్యార్థులు తమ బ్లడ్‌గ్రూపు తెలుసుకోవడానికి శిబిరం ఏర్పాటు చేశామన్నారు. ఇలాంటి కార్యక్రమాలు నిర్వహించడం అభినందనీయమని ప్రిన్సిపాల్ కృష్ణవేణి అన్నారు. కార్యక్రమంలో అధ్యాపకులు మోహనవల్లి, విష్ణుప్రియ, గురుమూర్తి, శ్రీనివాసులు, హెల్పింగ్ మైండ్స్ వ్యవస్థాపకులు అబూబకర్‌సిద్ధిక్, సభ్యులు పాల్గొన్నారు.

క్రికెట్ కోచింగ్ సెంటర్‌ను సద్వినియోగం చేసుకోండి

పీలేరు : స్థానిక శ్రీ భువన విద్యాలయంలో ఏర్పాటు చేసిన క్రికెట్ కోచింగ్ సెంటర్‌ను సద్వినియోగం చేసుకోవాలని ఆ పాఠశాల ప్రిన్సిపాల్ గుణలక్ష్మీ అన్నారు. శనివారం శ్రీ భువన విద్యాలయంలో పీలేరు ఇనిస్టిట్యూట్ ఆఫ్ క్రికెట్ కోచింగ్ సెంటర్‌ను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ పీలేరు ప్రాంత క్రీడాకారులు రాష్ట్ర, జాతీయ స్థాయి పోటీలకు వెళ్లేలా తర్ఫీదు ఇవ్వనున్నట్లు తెలిపారు. ప్రతి రోజూ ఉదయం 6.30 నుంచి 8 గంటల వరకు, సాయంత్రం 4.30 నుంచి 6.30 గంటల వరకు శిక్షణ ఇవ్వనున్నట్లు చెప్పారు.

స్కీం బోరు పరిశీలన

పీలేరు రూరల్ : మండలంలో తాగునీటి సమస్య తలెత్తకుండా ముందస్తు చర్యలు చేపడుతున్నట్లు ఎంపీడీఓ ఉపేంద్రరెడ్డి అన్నారు. శనివారం మండలంలో వివిధ గ్రామాల నుంచి వచ్చిన ఫిర్యాదుల మేరకు శనివారం జాండ్లపంచాయతీ ఆవులయ్యగారిపల్లెలో మూడు స్కీంబోర్లలో నీటిమట్టం తగ్గిందని, కావలిపల్లె పంచాయతీ ముల్లగూరవాండ్లపల్లె, కురవపల్లెలో నీటి మట్టం తగ్గిందని గుర్తించినట్లు తెలిపారు. రీబోరింగ్ చేయడం, కొత్తగా మోటార్లు అమర్చడం, అదనంగా పైపులు వేయడం లాంటి చర్యలతో తాగునీటి సమస్య లేకుండా చర్యలు తీసుకుంటామన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్‌డబ్ల్యూఎస్ జేఈ నాగరాజ నాయక్, కార్యదర్శి మహేష్, ఇంజనీరింగ్ అసిస్టెంట్ మురళీ తదితరులు పాల్గొన్నారు.

పేదల సంక్షేమం కోసం పరితపించే నేత జగన్

– ఎమ్మెల్యే అభ్యర్థి నిసార్ అహ్మద్
– వేంపల్లె, చీకలబైలు పంచాయతీల్లో ఇంటింటి ప్రచారం

మదనపల్లె : పేదల సంక్షేమం కోసం నిరంతరం పరితపించే ముఖ్యమంత్రి వైఎస్.జగన్‌మోహన్ రెడ్డిని ప్రజలందరూ మరోసారి ఆశీర్వదించాలని వైఎస్సార్ సీపీ ఎమ్మెల్యే అభ్యర్థి నిసార్ అహ్మద్ విజ్ఞప్తి చేశారు. మండలంలోని వేంపల్లె పంచాయతీ వేంపల్లె కస్బా, చీకలబైలు పంచాయతీలోని ఎగువ, దిగువ మేడిపల్లె, తిప్పారెడ్డిగారిపల్లె, జోలపేట తదితర గ్రామాల్లో ఇంటింటి ప్రచారం నిర్వహించారు. కార్యక్రమంలో నిసార్‌అహ్మద్, మాజీ ఎమ్మెల్సీ నరేష్‌కుమార్‌రెడ్డి, మున్సిపల్ చైర్‌పర్సన్ మనూజా రెడ్డి ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా నిసార్ అహ్మద్ మాట్లాడుతూ... దేశంలో ఏ రాష్ట్రంలో లేని విధంగా ముఖ్యమంత్రి జగన్ వలంటీర్, సచివాలయ వ్యవస్థను తీసుకువచ్చి, ప్రభుత్వ పాలనను ప్రజల వద్దకే చేరవేస్తున్నారన్నారు. రాష్ట్రం ఇంకా అభివృద్ధి చెందాలన్నా, సంక్షేమ పథకాలు కొనసాగాలన్నా.. రానున్న ఎన్నికల్లో వైఎస్సార్ సీపీ విజయం సాధించి సీఎం జగన్ మళ్లీ ముఖ్యమంత్రి కావాలన్నారు. టీడీపీ, జనసేన, బీజేపీ కూటమి నాయకులు గ్రామాలకు వచ్చి చెప్పే కల్లబొల్లి మాటలను నమ్మవద్దని ప్రజలకు సూచించారు. సూపర్ సిక్స్ పేరుతో టీడీపీ అధినేత చంద్రబాబు బూటకపు హామీలతో మోసగించేందుకు ప్రయత్నిస్తున్నాడని, ప్రజలు అప్రమత్తంగా ఉండాలన్నారు. టీడీపీ రోజురోజుకీ ప్రజాదరణ కోల్పోతోందనడానికి మదనపల్లెలో చంద్రబాబు రోడ్‌షోకు జన స్పందన లేకపోవడమే నిదర్శనం అన్నారు. ఎన్నికల సమయంలో చంద్రబాబు చెప్పే మాయమాటలు నమ్మి మోసపోకుండా, మంచి చేసిన జగనన్నను మనసారా ఆశీర్వదించి, మరోసారి ముఖ్యమంత్రిగా చేయాలన్నారు. రాజంపేట పార్లమెంటుకు వైఎస్సార్ సీపీ అభ్యర్థిగా పోటీ చేస్తున్న ఎంపీ మిథున్‌రెడ్డి, మదనపల్లె అసెంబ్లీ


ప్రచారం నిర్వహిస్తున్న ఎమ్మెల్యే అభ్యర్థి నిసార్ అహ్మద్

నియోజకవర్గానికి పోటీచేస్తున్న నిసార్‌అహ్మద్ అయిన తనకు ఫ్యాన్ గుర్తుపై ఓటువేసి గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో ఎంపీటీసీ మమత, చిప్పిలి జగన్నాథరెడ్డి, జన్నే రాజేంద్రనాయుడు, కనుగొండ శ్రీనివాసులు, బక్కోళ్ల సుధాకర, ఎం.ఎస్.శ్రీనివాసులురెడ్డి, రామక్క, లక్ష్మీదేవి, ఉపసర్పంచ్ ఎస్.శైలజ, చలపతినాయుడు, మండెంమూర్తి తదితరులు పాల్గొన్నారు.

వైఎస్సార్‌సీపీతోనే అభివృద్ధి సాధ్యం

– పీలేరు ఎమ్మెల్యే చింతల రామచంద్రారెడ్డి

కలికిరి: వైఎస్సార్‌సీపీతోనే ప్రతి ఇంటా సంక్షేమం సాధ్యమవుతుందని పీలేరు ఎమ్మెల్యే చింతల రామచంద్రారెడ్డి అన్నారు. మండలంలోని మేడికుర్తి గ్రామ పంచాయతీ పరిధిలోని కొమ్మేపల్లి, సన్యాసివారిపల్లి, మజ్జిగవాండ్లపల్లి, కూకటిగొల్లపల్లి గ్రామాల్లో ఇంటింటా ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వైఎస్సార్‌సీపీ ప్రభుత్వ హయాంలో ప్రతి ఒక్కరికి జరిగిన మేలును బేరీజు వేసుకుని సార్వత్రిక ఎన్నికలలో తిరిగి వైఎస్సార్‌సీపీని గెలిపించాలని ఆయన కోరారు. వలంటీరు, సచివాలయ వ్యవస్థతో గ్రామ స్వరాజ్యాన్ని తీసుకువచ్చిన సీఎం వైఎస్ జగన్ మోహన్ రెడ్డిని మళ్లీ సీఎం చేసుకుంటే రాష్ట్రం సుభిక్షంగా ఉంటుందన్నారు. ముఖ్యమంత్రిని నేరుగా ఎదుర్కోలేకనే చంద్రబాబు కుట్రలు పన్ని జనసేన, బీజేపీతో కలిసి కూటమిగా ఏర్పడి ప్రజలను మోసం చేయడానికి మరోసారి ముందుకు వస్తున్నారని వివరించారు. కనీసం వృద్ధులు, వికలాంగులకు ఇంటి వద్ద ఫించను ఇవ్వకుండా కోర్టుకెళ్లి వలంటీర్ల సేవలను అడ్డుకున్న ప్రతి పక్షాల కుట్రలకు ప్రజలు తమ ఓటుతో బుద్ధి చెప్పాలన్నారు. నియోజకవర్గంలో నిత్యం ప్రజా సమస్యల పరిష్కారం, అభివృద్ధే ధ్యేయంగా పని చేసిన తనను, రాజంపేట పార్లమెంటు సభ్యులు పీవీ మిథున్ రెడ్డిని అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో మార్క్‌ఫెడ్ మాజీ చైర్మన్ నల్లారి తిమ్మారెడ్డి, ఎంపీపీ నూర్జహాన్, వైఎస్సార్‌సీపీ మండల కన్వీనర్ రమేష్‌కుమార్ రెడ్డి, సర్పంచ్‌లు నాగవేణి, వెంకటరెడ్డి, ఎంపీటీసీ అల్లా బక్షు, నాయకులు రత్నశేఖర్‌రెడ్డి, సతీష్‌రెడ్డి, రాహుల్ చక్రవర్తి రెడ్డి, మధుసూదన్ రెడ్డి, ఎస్టీడీ హరి, విజయకుమారి, మహేంద్రరెడ్డి తదితరులు పాల్గొన్నారు.


వైఎస్సార్‌సీపీ ఎన్నికల కరపత్రం మహిళకు అందచేస్తున్న ఎమ్మెల్యే చింతల రామచంద్రారెడ్డి

సంక్షేమ సారథి జగనన్నకు మరో అవకాశం ఇవ్వండి

పీలేరు : మరింత అభివృద్ధి, సంక్షేమం ఆకాంక్షిస్తూ రాష్ట్ర ముఖ్యమంత్రి వై.ఎస్. జగన్‌మోహన్‌రెడ్డికి మరో అవకాశం ఇవ్వాలని పీలేరు, కేవీపల్లె మండలాల వైఎస్సార్‌సీపీ ఎన్నికల ఇన్‌చార్జి పెద్దిరెడ్డి సుధీర్‌రెడ్డి, మాజీ ఎమ్మెల్యే జీ.వి. శ్రీనాథరెడ్డి అన్నారు. శనివారం పీలేరు పట్టణంలోని తిరుపతి రోడ్డు, బండ్లవంక ప్రాంతాల్లో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గత ఎన్నికల సందర్భంగా వైఎస్ జగన్ ఇచ్చిన హామీలన్నీ దాదాపు అమలు చేసి మాటమీద నిలబడిన వ్యక్తిగా పేరొందారని పేర్కొన్నారు. ముఖ్యమంత్రి వైఎస్ జగన్ వైపు ధర్మం, న్యాయం ఉన్నాయని, ఆయనకు ప్రజలందరూ అండగా నిలవాలని పిలుపునిచ్చారు. ప్రతిపక్షనేత చంద్రబాబుది అంతా మోసం, దగాలతో కూడుకున్నదని, ఎలాగైనా గెలవాలని నోటికొచ్చిన హామీలు ఇస్తున్నారని.. ప్రజలంతా అప్రమత్తంగా ఉండాలన్నారు. ప్రజలు మోసపోరాదని, చంద్రబాబుకు తగిన గుణపాఠం చెప్పాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో జెడ్పీటీసీ ఎ.టి. రత్నశేఖర్‌రెడ్డి, జీ.వి. రాకేష్‌రెడ్డి, నరసింహారెడ్డి, హబీబ్‌బాషా, మహితాఆనంద్, ఉదయ్, నాగభూషణం, కృష్ణారెడ్డి, చైతన్యరెడ్డి, విజయశేఖర్‌రెడ్డి, దామోదర్‌రెడ్డి, సురేంద్రరెడ్డి, కాటయ్య, చక్రధర్ తదితరులు పాల్గొన్నారు.


ఎన్నికల ప్రచారం చేస్తున్న పెద్దిరెడ్డి సుధీర్‌రెడ్డి, మాజీ ఎమ్మెల్యే జీ.వి. శ్రీనాథరెడ్డి

ఫ్యాన్ గుర్తుకు ఓటు వేయండి

– చింతల శివానందరెడ్డి

కలకడ : రాష్ట్రం మరింత అభివృద్ధి చెందడం కోసం, తిరిగి వైఎస్సార్‌సీపీకి పట్టం కట్టాలని వాల్మీకిపురం మాజీ జడ్పీటీసీ సభ్యులు, ఎమ్మెల్యే సోదరుడు చింతల శివానందరెడ్డి కోరారు. రాజంపేట పార్లమెంట్ సభ్యుడిగా పివి మిథున్‌రెడ్డిని, పీలేరు ఎమ్మెల్యేగా చింతల రామచంద్రారెడ్డిని అధిక మెజార్టీతో గెలిపించాలని కోరారు. శనివారం మండలంలోని కె.బాటవారిపల్లె, గంగాపురం పంచాయతీలలోని ఆంజనేయవడ్డిపల్లె, పోతువారిపల్లె, హరిజనవాడ, బండమీద వడ్డిపల్లె, షేర్‌ఖాన్‌వంక, కత్తివారిపల్లె, గంగాపురం తదితర గ్రామాలలో ఆయన పర్యటించారు. ఫ్యాన్ గుర్తుకు ఓటు వేయాలని అభ్యర్థించారు. మాయమాటలు చెప్పే రాజకీయ పార్టీలు గుంపులుగా వస్తున్నాయన్నారు. నిజాయితీగా అభివృద్ధి చూసి ఓటు వేయమని ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి కోరుతున్నారని గుర్తు చేశారు.

ఈ కార్యక్రమంలో ఎంపీపీ శ్రీదేవి, జెడ్పీటీసీ సభ్యురాలు హారిక, సింగల్ విండో అధ్యక్షులు వెంకట్రమణరెడ్డి, కన్వీనర్ కమలాకర్ రెడ్డి, సచివాలయ కన్వీనర్ మోహన్‌రాజ్, వైఎస్సార్ సీపీ నాయకులు రవి కుమార్, షావత్ అల్లీఖాన్, కెఎస్ మస్తాన్, జిలానీ, అంజన్‌కుమార్, నాగరాజ, చిన్న, కుమార్‌నాయుడు, చిన్నరెడ్డెప్ప, సుల్తానీబాష, ఉదయ్‌భాస్కర్, జగన్‌మోహన్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.


పోతువారిపల్లెలో ఇంటింటి ప్రచారం చేస్తున్న చింతల శివానందరెడ్డి తదితరులు

గ్రామ వలంటీర్లు రాజీనామా


కేవీపల్లె : ఎంపీడీఓ యోగేంద్రకు రాజీనామా పత్రాలు అందజేస్తున్న వగళ్ల గ్రామ వలంటీర్లు


కలకడలో పీలేరు ఎమ్మెల్యే చింతల రామచంద్రారెడ్డికి మద్దతు తెలుపుతున్న నడిమిచెర్ల వలంటీర్లు, సర్పంచ్, ఎంపీటీసీ సభ్యులు

కేవీపల్లె : మండలంలో పలువురు గ్రామ వలంటీర్లు రాజీనామా చేశారు. శనివారం తమ రాజీనామా పత్రాలను ఎంపీడీఓ యోగేంద్రకు అందజేశారు. కేవీపల్లె గ్రామ సచివాలయ పరిధిలో లక్ష్మీరెడ్డిగారిపల్లెకు చెందిన నలుగురు రాజీనామా చేశారు. అలాగే వగళ్ల గ్రామ సచివాలయం పరిధిలో మొత్తం 17 మంది గ్రామ వలంటీర్లుగా పని చేస్తుండగా అందరూ రాజీనామా చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఈ సార్వత్రిక ఎన్నికల్లో ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డికి తమవంతు మద్దతు తెలపడానికి రాజీనామా చేసినట్లు తెలిపారు.

పీలేరు రూరల్ : పీలేరు పట్టణం బండ్లవంక గ్రామ సచివాలయం 2లో పని చేస్తున్న ముగ్గురు గ్రామ వలంటీర్లు రాజీనామా చేశారు. శనివారం రాజీనామా పత్రాలు గ్రామ సచివాలయ కార్యదర్శి పద్మనాభంకు అందజేశారు. రాజీనామా చేసిన వారిలో రెడ్డిబాషా, చక్రపాణి, షాకీరుల్లా ఉన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తాము వైఎస్సార్‌సీపీకి మద్దతు పలకడానికి తమ పదవులకు రాజీనామా చేసినట్లు తెలిపారు.

కలకడ : మండలంలోని నడిమిచెర్ల సచివాలయం పరిధిలోని 14 మంది వలంటీర్‌లు శనివారం రాజీనామా పత్రాలను ఎంపీడీఓ పరమేశ్వర్‌రెడ్డికి అందజేశారు. అనంతరం ఎమ్మెల్యే చింతల రామచంద్రారెడ్డికి మద్దతు తెలిపారు. నడిమిచెర్ల సర్పంచ్ నల్లమ్మ నరసింహారెడ్డి, ఎంపీటీసీ సభ్యులు క్రిష్ణారెడ్డి, నాయుకులు జశ్వంత్‌రెడ్డి, బాబురెడ్డి, యల్లయ్య వెంట ఇంటింటి ప్రచారం చేస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో వైఎస్సార్‌సీపీ పీలేరు నియోజకవర్గ పరిశీలకులు సహదేవరెడ్డి, ఎంపీపీ శ్రీదేవి, కన్వీనర్ కమలాకర్‌రెడ్డి, సింగల్‌విండో అధ్యక్షులు వెంకట్రమణరెడ్డి, రవికుమార్, మోహన్‌రాజ్ తదితరులు పాల్గొన్నారు.

ఎన్నికల నియమావళిని అనుసరించాలి

మదనపల్లె : సార్వత్రిక ఎన్నికల కోడ్ అమలులో ఉన్నందున రాజకీయ పార్టీలు ప్రవర్తనా నియమావళిని అనుసరించాలని నియోజకవర్గ ఎన్నికల అధికారి హరిప్రసాద్ స్పష్టం చేశారు. శనివారం సబ్ కలెక్టరేట్‌లో నియోజకవర్గంలోని వివిధ రాజకీయపార్టీల ప్రతినిధులతో ప్రత్యేక సమావేశం ఏర్పాటుచేశారు. ఈ సందర్భంగా ఆర్వో హరిప్రసాద్ మాట్లాడుతూ...నామినేషన్ల ప్రక్రియలో తీసుకోవాల్సిన జాగ్రత్తలు, ప్రచారంలో వాహనాల వినియోగం, సభలు, సమావేశాలు, ఊరేగింపుల నిర్వహణకు ముందుగా తీసుకోవాల్సిన అనుమతుల వ్యవహారంపై ఆయన రాజకీయపార్టీలకు సూచనలు జారీచేశారు. ఎన్నికల ప్రచారంలో రాజకీయ పార్టీలు, అభ్యర్థులు చేసే వ్యయంపై, పర్యవేక్షణ అంశాలపై పార్టీల ప్రతినిధులకు సూచనలు ఇచ్చారు. ఫారం–6, 8 లను ఏప్రిల్ 16 వరకు స్వీకరించి, వాటిని ఈనెల 25న విడుదల చేస్తామన్నారు. ఏప్రిల్ 1కి 18 సంవత్సరాలు పూర్తయ్యే యువతీ,యువకులు ఈ ఎన్నికల్లో ఓటరుగా నమోదుచేసుకునేందుకు అర్హులని, ఇప్పటికే దీనికి సంబంధించి కళాశాలల్లో ప్రత్యేకంగా అంబాసిడర్లును ఏర్పాటుచేసి అర్హత కలిగిన ప్రతి ఒక్కరికీ ఓటు హక్కు కల్పించామన్నారు. అలాగే స్వీప్ యాక్టివిటీస్‌లో భాగంగా ఓటు ప్రాధాన్యతను తెలుపుతూ, పోలింగ్‌శాతాన్ని పెంచేందుకు అవగాహన కల్పిస్తున్నామన్నారు. కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ కే.ప్రమీల, వైఎస్సార్ సీపీ తరపున మున్సిపల్ వైస్‌చైర్మన్ జింకా చలపతి, కాంగ్రెస్ తరపున సురేంద్ర తదితరులు పాల్గొన్నారు.

ఎంపీ, ఎమ్మెల్యే పర్యటనకు తరలిరండి


కార్యకర్తల సమావేశంలో మాట్లాడుతున్న డాక్టర్ ఇక్బాల్ అహమ్మద్, హరీష్‌రెడ్డి, తదితరులు

కలకడ : రాజంపేట పార్లమెంట్ సభ్యులు పీవీ మిథున్‌రెడ్డి, పీలేరు ఎమ్మెల్యే చింతల రామచంద్రారెడ్డిలు ఆదివారం ఉదయం 10 గంటల నుంచి సాయంత్రం 8 గంటల వరకూ కలకడ పర్యటనలో ఉంటారని వైఎస్సార్ సీపీ నాయకులు, కార్యకర్తలు హాజరుకావాలని రాష్ట్ర మైనార్టీ కమిషన్ చైర్మన్ డాక్టర్ ఇక్బాల్ అహమ్మద్, ఎంపీఎండీసీ డైరెక్టర్ హరీష్‌రెడ్డిలు కోరారు. ఆదివారం ఉదయం నుంచి కలకడ వైఎస్సార్‌సీపీ కార్యాలయం వద్ద కార్యకర్తల సమావేశం నిర్వహించనున్నారని తెలిపారు. అనంతరం పంచాయతీల వారిగా కార్యకర్తలతో సమీక్ష సమావేశం ఉంటుందన్నారు. అనంతరం ముస్లిం సోదరులతో కలసి ఇఫ్తార్‌విందులో పాల్గొంటారన్నారు. కార్యక్రమంలో ఎంపీపీ శ్రీదేవి, కన్వీనర్ కమలాకర్‌రెడ్డి, సింగల్‌విండో అధ్యక్షులు వెంకట్రమణరెడ్డి, సచివాలయ కన్వీనర్ మోహన్‌రాజ్, నడిమిచెర్ల సర్పంచ్ నల్లమ్మ నరసింహారెడ్డి, ఎంపీటీసీ సభ్యు లు క్రిష్ణారెడ్డి, నాయకులు జశ్వంత్‌రెడ్డి, బాబురెడ్డి, యల్లయ్య , రవికుమార్ పాల్గొన్నారు.

దరఖాస్తు గడువు పెంపు

మదనపల్లె సిటీ: ఏపీ పాలిసెట్ దరఖాస్తుకు గడువు పెంచినట్లు జీఎంఆర్ పాలిటెక్నిక్ కాలేజీ ప్రిన్సిపాల్ ఓబులేసు తెలిపారు. వరుసగా సాధారణ సెలవులు రావడంతో దర ఖాస్తు గడువును ఈనెల 10 వరకు పెంచారన్నారు. ఈ అవకాశాన్ని విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

పోలీసుల కవాతు

సిద్దవటం : రానున్న ఎన్నికల దృష్ట్యా మండల కేంద్రమైన సిద్దవటంలోని దిగువపేట నుంచి పోలీసు స్టేషన్ వరకు శనివారం ఒంటిమిట్ట సీఐ పురుషోత్తంరాజు, సిద్దవటం ఎస్ఐ పెద్ద ఓబన్న ఆధ్వర్యంలో పోలీసు కవాతు నిర్వహించారు.

విద్యాసామగ్రి పంపిణీ

నిమ్మనపల్లె : మండలంలోని రాచవేటివారిపల్లె ఎంపీయూపీ పాఠశాలలో కుశశ్రీ, జైదీప్‌ల జన్మదినాన్ని పురస్కరించుకుని విద్యార్థులకు విద్యాసామగ్రి పంపిణీ చేశారు. శనివారం రాచవేటివారిపల్లె ప్రాథమికోన్నత పాఠశాలలో జరిగిన కార్యక్రమానికి ఎంఈఓలు యం.ఆర్.పద్మావతి, కే.నారాయణ ముఖ్యఅతిథులుగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా దాతలు దీపిక, టెక్నోమో మహేష్‌లు రూ.15వేలు విలువ చేసే నోటుపుస్తకాలు, పెన్నులు, పెన్సిల్స్ తదితర విద్యాసామగ్రిని విద్యార్థులకు అందించారు. కార్యక్రమంలో హెచ్ఎం జయరామిరెడ్డి, ఉపాధ్యాయులు వేణుగోపాల్‌రెడ్డి, రిటైర్డ్ టీచర్ జీ.వి. ప్రసాద్, పేరెంట్స్‌కమిటీ మంజుల తదితరులు పాల్గొన్నారు.

వాహనాల తనిఖీ


చెక్‌పోస్ట్‌లో వాహనాలను తనిఖీ చేస్తున్న పోలీసులు

రామసముద్రం: రామసముద్రం మండలంలోని సరిహద్దు చెక్‌పోస్ట్‌లో శనివారం సీఐ సద్గురు, ఎస్ఐ చంద్రశేఖర్‌లు ముమ్మరంగా వాహనాలను తనిఖీ చేశారు. అలాగే చెక్‌పోస్ట్‌లో విధులు నిర్వహిస్తున్న సిబ్బందికి పలు సూచనలు, సలహాలు అందజేశారు. సీఐ మాట్లాడుతూ ఎన్నికల సందర్భంగా వచ్చి పోయే వాహనాలపై ప్రత్యేక నిఘా ఉంచాలన్నారు. కొత్త వ్యక్తులు , కొత్తవాహనాలపై ప్రత్యేక దృష్టి సారించాలని , ఎలాంటి నిషేధిత వస్తువులు రవాణా జరిగినా సహించేది లేదన్నారు.

వడదెబ్బపై జాగ్రత్తగా ఉండాలి


ఎలవానెల్లూరులో వడదెబ్బపై అవగాహన కల్పిస్తున్న వైద్యాధికారులు

రామసముద్రం: వడదెబ్బపై ప్రతి ఒక్కరు జాగ్రత్తగా ఉండాలని రామసముద్రం మెడికల్ ఆఫీసర్ డాక్టర్ లీలా తెలిపారు. శనివారం మెడికల్ ఆఫీసర్ ఆధ్వర్యంలో వడదెబ్బపై రామసముద్రం, ఎలవానెల్లూరు గ్రామాల్లో ప్రజలకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా వడదెబ్బ సోకకుండా తీసుకోవాల్సిన జాగ్రత్తలపై ప్రజలకు సూచించారు. ఉష్ణోగ్రత అధికంగా ఉండటం వలన మధ్యాహ్నం వేళ ప్రజలు బయట తిరగరాదన్నారు. అత్యవసర సమయాల్లో వెళ్లాలనుకుంటే తలకు టోపి పెట్టుకొని వెళ్లాలన్నారు. అధికంగా కొబ్బరి నీళ్లు, మజ్జిగ , నీరు తాగాలన్నారు. ఓఆర్ఎస్ ద్రావణాన్ని తాగాలన్నారు. వడదెబ్బ సోకినప్పుడు చెమటలు పట్టకపోవడం, ఉష్ణోగ్రత అధికంగా పెరగడం , వణుకు పుట్టడం, మగత నిద్ర, మూర్ఛ రావడం వంటి లక్షణాలు ఉంటాయన్నారు. ప్రతి ఒక్కరు ఎండకు దూరంగా ఉండాలన్నారు. అనంతరం ఓఆర్ఎస్ ప్యాకెట్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ ప్రత్యూష, రాజేశ్వరమ్మ, సుధాకర్, అరుణ, హేమలత, ఏఎన్ఎంలు, ఆశావర్కర్లు పాల్గొన్నారు.

టెక్నాలజీపై అవగాహన ఉండాలి


మిట్స్ కళాశాలలో విద్యార్థులకు అవగాహన కల్పిస్తున్న ఆశీష్‌చద్దా

కురబలకోట: విద్యార్థులు ఎప్పటికప్పుడు కొత్త టెక్నాలజీపై పట్టు సాధించాలని, అప్‌డేట్ కాకపోతే అవుట్‌డేట్ అవుతారని బెంగళూరులోని ఎల్ అండ్‌టీ మైండ్ ట్రీ ప్రాజెక్టు ప్రోగ్రాం మేనేజింగ్ డైరెక్టర్ ఆశీష్‌చద్దా అన్నారు. శనివారం అంగళ్లులోని మిట్స్ ఇంజినీరింగ్ కళాశాలలో కంప్యూటర్ సైన్స్ విభాగం ఆధ్వర్యంలో జాతీయ స్థాయిలో టెక్నికల్ సింపోసియం నిర్వహించారు. ముఖ్య అతిథిగా ఆయన మాట్లాడుతూ విద్యార్థుల, ఉద్యోగుల కేరీర్‌ను టెక్నాలజీ నిర్దేశిస్తోందన్నారు. లేటెస్ట్ టెక్నాలజీ పట్ల అవగాహన పెంచుకోవాలన్నారు. ఉద్యోగాల్లో రాణించాలంటే లర్న్, అడాప్ట్, స్కిల్ ఛేంజింగ్ ఎబిలిటీ తప్పనిసరిగా ఉండాలన్నారు. కమ్యూనికేషన్ స్కిల్స్ ప్రతి విద్యార్థికి అవసరమన్నారు. ఇందుకు వివిధ రకాలకు చెందిన విభిన్న వ్యక్తులతో మాట్లాడాలన్నారు. కనీసం రెండు ప్రోగ్రామింగ్ లాంగ్వేజెస్‌పై కూడా పట్టు ఉండాలన్నారు. అప్పుడే కేరీర్‌లో పోటీని తట్టుకుని ఉనికి చాటగలరన్నారు.

సంక్షేమం కొనసాగాలంటే జగనే రావాలి

– ఎంపీ పీవీ మిథున్‌రెడ్డి

సుండుపల్లె(రాజంపేట) : ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డితోనే రాష్ట్రంలో సంక్షేమ పాలన కొనసాగిందని, అది అలాగే కొనసాగాలంటే మళ్లీ జగనే సీఎం కావాలనే నిర్ణయానికి ప్రజలు వచ్చేశారని రాజంపేట ఎంపీ పీవీ మిథున్‌రెడ్డి అన్నారు. శనివారం రాజంపేట నియోజకవర్గంలోని సుండుపల్లె మండలంలోని చిన్నగొల్లపల్లె, మడితాడు, రాయవరం, పెద్దనేనికాల్వ పంచాయతీలలో పల్లెలలో రాజంపేట ఎమ్మెల్యే అభ్యర్థి ఆకేపాటి అమరనాథరెడ్డితో కలిసి ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సంక్షేమ పథకాలు తిరిగి కొనసాగాలన్న, అవ్వాతాతలకు ఇంటి వద్దకే పెన్షన్ రావాలన్న, ఫ్యాన్ గుర్తుకే ఓటు వేయాలని ఓటర్లను అభ్యర్థించారు. ఎమ్మెల్యే అభ్యర్థి ఆకేపాటి అమరనాథరెడ్డి మాట్లాడుతూ సుండుపల్లె మండలంలో నెలకొన్న సమస్యలను పరిష్కరించడంలో తాను ముందంజలో ఉంటానన్నారు. తనతోపాటు ఎంపీ అభ్యర్థిగా మిథున్‌రెడ్డిని అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కోరారు. వైఎస్సార్‌సీపీ నేతలు యర్రప్పరెడ్డి అజయ్‌రెడ్డి, అజంతమ్మ, మండల కన్వీనరు రామస్వామిరెడ్డి, జేసీఎస్ కన్వీనరు రెహమాన్‌ఖాన్, బీఎల్ నరసింహారెడ్డి, ఆరంరెడ్డి, మదన్‌రెడ్డి, సర్పంచి రామజయచంద్ర, జెడ్పీటీసీ ఇస్మాయిల్ పాల్గొన్నారు.


విస్తృత ప్రచారం నిర్వహిస్తున్న మిథున్ రెడ్డి, ఆకేపాటి అమర్‌నాథ్‌రెడ్డి

ఓటు వజ్రాయుధం లాంటిది

వాల్మీకిపురం: సమాజంలో ఓటు హక్కు కలిగిన ప్రతి ఒక్కరూ తమ ఓటును సద్వినియోగం చేసుకోవాలని మండల తహసీల్దార్ ఖాతిజున్ కుబ్రా అన్నారు. శనివారం స్థానిక తహసీల్దార్ కార్యాలయం నుంచి గాంధీ బస్టాండ్ వరకు ర్యాలీ నిర్వహించారు. స్థానిక గాంధీబస్టాండ్‌లో మానవహారంగా ఏర్పడి ఓటు హక్కుపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో ఎస్ఐ నాగేశ్వర రావు, ఎంపీడీఓ సుధాకర్ రెడ్డి, డిప్యూటీ తహసీల్దార్ ఫిరోజ్ ఖాన్, ఏడీఏ వాణిశ్రీ, ఏఓ హేమలత, రెవెన్యూ, పోలీస్ సిబ్బంది, విద్యార్థులు, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

కలకడ : ఓటుహక్కు వినియోగించుకోవడం బాధ్యతగా తీసుకోవాలని తహసీల్దార్ ప్రియదర్శిని, ఎంపీడీఓ పరమేశ్వర్‌రెడ్డి కోరారు. శనివారం కలకడ ఎంపీడీఓ కార్యాలయం నుంచి కలకడ మూడురోడ్ల కూడలి వరకూ అవగాహన ర్యాలీ నిర్వహించి, కలకడ పోలీస్ స్టేషన్ ఎదురుగా మానవహారం ఏర్పాటు చేసి ఓటు విలువ తెలియజేశారు. ఈ కార్యక్రమంలో బీఎల్ఓలు, అంగన్‌వాడీ సిబ్బంది పాల్గొన్నారు.


వాల్మీకిపురం: ర్యాలీ నిర్వహిస్తున్న రెవెన్యూ , పోలీస్ సిబ్బంది


కలకడ: ఓటు హక్కు వినియోగంపై అవగాహన కల్పిస్తూ మానవహారంగా ఏర్పడిన దృశ్యం